# బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



నినాదాలు చేస్తున్న మహిళలు, యువకులు



పీరంపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

కులకచర్ల, నవంబర్ 19 : అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని పరిగి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం కులకచర్ల మండల పరిధిలోని పీరంపల్లి, బొంరెడ్డిపల్లి, బండవెల్కిచర్ల, రాంనగర్, ఎర్రగోవింద్‌తండా, చెల్లాపూర్, హన్మ్యానాయక్‌తండా, సాల్వీడ్, ఘనాపూర్, కామునిపల్లి, బోట్యానాయక్‌తండా గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి అధ్యక్షతన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలను నేరుగా అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే, సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. గతంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కరువై ప్రజలు వివిధ రకాలుగా ఇబ్బందులు పడ్డ విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నాడు చేయని అభివృద్ధి నేడు చేస్తామని గ్యారంటీలు అమలు చేస్తామని చెబితే ప్రజలు నమ్మే పరిస్థితిలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకంతో చెరువులకు మరమ్మతులు చేయించి పూర్వవైభవం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. క్లస్టర్ల వారీగా రైతువేదికలను ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నదని తెలిపారు. మహిళా సంఘాలకు గ్రామగ్రామాన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అవసరమున్నచోట్ల బీసీ, ఎస్టీ, ఎస్సీ కమ్యూనిటీ భవనాలు నిర్మించేందుకు తనవంతుగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించేందుకు చర్యలు తీసుకున్నదని, విద్య, వైద్యం పరంగా చాలా సంస్కరణలు తీసుకొచ్చినట్లు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి పరిగి ఎమ్మెల్యేగా గెలిపిస్తే పరిగి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. తన తండ్రి కొప్పుల హరీశ్వర్‌రెడ్డి ప్రజాసేవే పరమార్థంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరితపించేవారని ఆయన అడుగు జాడల్లో తాను కూడా నియోజకవర్గప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పరిగి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం ద్వారా భారీగా నిధులను మంజూరు చేసేందుకు కృషిచేస్తానని అన్నారు. గ్రామగ్రామాన పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడంతో పాటు కొత్తగా చేయాల్సిన పనులు ప్రారంభించి పూర్తయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. పరిగి ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేయాలంటే కేవలం బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యం అవుతుందని, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామికి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచారానికి బయలు దేరి వెళ్లారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ హరికృష్ణ, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పీరంపల్లి రాజు, మండల మాజీ అధ్యక్షుడు సారా శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాజప్ప, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు జుబేర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సునందా బుగ్గన్న యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శంకర్‌నాయక్, గుండుమల్ల నర్సింహులు, లక్ష్మయ్య, బాలయ్య, బిచ్చయ్య, అంజిలయ్య, పీరంపల్లి గ్రామ సర్పంచ్ రాధికాసోమలింగం, బొంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అంజిలయ్య, గ్రామస్తులు చంద్రయ్య, బండవెల్కిచర్ల ఎంపీటీసీ జ్యోతిశ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాములు, సాల్వీడ్ మాజీ సర్పంచ్ కొండయ్య, చెల్లాపూర్ సర్పంచ్ చంద్రయ్య, ఘనాపూర్ ఎంపీటీసీ తనయుడు వెంకట్, కామునిపల్లి గ్రామ సర్పంచ్ మైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బండవెల్కిచర్లలో నిర్వహించిన భారీ ర్యాలీ

## ఎమ్మెల్యే సతీమణి ప్రచారం..



పరిగి టౌన్, నవంబర్ 19 : ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం పరిగి మండల పరిధిలోని ఖుదావంద్‌పూర్ గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఆమె వెంట సర్పంచ్ పరిగి గోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతిగారి సురేందర్‌కుమార్, ఎంపీటీసీ బొంపల్లి ఉమాదేవి, నాయకులు సయ్యద్ పల్లి, వెంకటయ్య, ఉప సర్పంచ్ లక్ష్మమ్మ, వార్డు సభ్యులు నర్సింహులు, యాదయ్య, హన్మయ్య, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..



దోమ, నవంబర్ 19: బీఆర్ఎస్ నాయకుడు కొప్పుల అనిల్‌రెడ్డి, జడ్పీటీసీ నాగిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు చెందిన అయినాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సరగళ్ల మైసయ్యతో పాటు ఆయన సంబంధీకులు 30 మంది ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన ఔషని శ్రీనివాస్, నర్సింహులు కుటుంబాలకు చెందిన మరో 20 మంది కూడా బీఆర్ఎస్ చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ గార్లపల్లి మల్లేశ్, ఎంపీటీసీ విజయాంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ గౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఈడ్గి రుక్మయ్య, సైదుపల్లి భీమయ్య, మైనార్టీ నాయకులు సర్దార్, మునువర్ అలీ, జహంగీర్ పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే రేవంత్‌రెడ్డి నీచరాజకీయాలు




విలేకరుల సమావేశంలో మట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, నవంబర్ 19:ఓటమి భయంతోనే రేవంత్‌రెడ్డి నీచరాజకీయాలకు పాల్పడుతున్నట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం కోస్గిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మట్లాడారు. సోషల్ మీడియాలో పట్నం నరేందర్ రెడ్డి మామ కాంగ్రెస్‌లో చేరారని తప్పుడు ప్రచారం చేస్తున్నాడని మండిపడారు. నా సొంత మామ రఘునాథ్‌రెడ్డి తమ్ముడు జగన్నాథ్ రెడ్డిని మభ్యపెట్టి మాయ మాటలు చెప్పి శుక్రవారం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారన్నారు. శుక్రవారం బొంరాస్‌పేట్ మండలంలో నిర్వహించిన రేవంత్‌రెడ్డి రోడ్ షోకు జనాలు రాక పోవడంతో మతి భ్రమించి ఏంచేస్తున్నాడో ఆయనకే అర్థం కాడంలేదన్నారు. రేవంత్‌కు ప్రజల్లో తిరిగి ఓటు అడిగేందుకు మొఖంలేక, జగన్నాథ్ రెడ్డి ఇంటికి పోయి కండువా కప్పి నరేందర్ రెడ్డి సొంత మామ అన్ని తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. పీసీసీ పదవి కొనుగోలు చేసి టికెట్లు అమ్ముకొన్న బ్రోకర్‌గా రేవంత్ రెడ్డిని పేర్కొన్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలతో పాటు, దాడులకు దిగి ప్రశాంతంగా ఉన్న కొడంగల్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సలీం, మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేణుగోపాల్ , కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్, బాలేశ్, పార్టీ మండల అధ్యక్షుడు హన్మంతు రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మ్యకల రాజేష్ , ఇన్‌చార్జి కవిత బీఆర్ఎస్ నాయకులు రాజేందర్ రెడ్డి, రాము, ఎర్రకిష్టప్ప, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ముగియగానే కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



కారుగుర్తుకు ఓటేయ్యాలని ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్, నవంబర్ 19: కాంగ్రెస్ హడావుడి ఈ పది రోజులు మాత్రమే ఉంటుందని, ఆ తరువాత ప్రజలు తిప్పికొడితే అడ్రస్ లేకుండా పోవడం ఖాయమని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పర్సాపూర్, అన్నారం. నాగారం, రుద్రారం, పాటుమీదిపల్లి, బోనమ్మతండా, బీమ్లీతండా, బయపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయం రావడంతో కాంగ్రెస్‌కు అమ్ముడుపోయిన నాయకులు ప్రజల్లోకి వస్తున్నారని, ఎన్నికల పర్వం ముగిసిందంటే మళ్లీ కనుమరుగవడం ఖాయమన్నారు. ప్రజలు మోసపూరిత మాటలను నమ్మకుండా అభివృద్ధిని ఆకాంక్షించే బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు. డబ్బు సంచులు, దాడులతో ఎమ్మెల్యేగా గెలవాలని రేవంత్ కుట్రలు పన్నుతున్నాడని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని అంటున్నాడని మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలో.. నిరంతర విద్యుత్ సరఫరా చేసే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలో రైతులు, ప్రజలు ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో కొడంగల్ ఏవిధంగా అభివృద్ధిని సాధించిందో ప్రజల ముందుందని, మరోమారు ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తానన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా ప్రకటించి గిరిజనులకు రాజ్యాధికారాన్ని కట్టబెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, రైతులు రైతుబంధు, రైతుబీమా, 24గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాతో నేడు ఆత్మబలంతో వ్యవసాయం చేసుకొంటున్నట్లు పేర్కొన్నారు. పంటను దళారీల ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరతో కొంటున్నట్లు గుర్తుచేశారు. వచ్చే నెల నుంచి 18 సంవత్సరాలు నిండిన మహిళకు ప్రతి నెలా రూ.3వేలు, వృద్ధులకు ఆసరా పింఛన్ రూ.2వేల నుంచి 5వేలకు పెంచి అందించనున్నట్లు పేర్కొన్నారు. అంటే ప్రతి ఇంట్లో అత్తకు రూ.ఐదువేలు వస్తే.. కోడలుకు రూ. మూడువేలు వస్తుందని తెలిపారు. రైతుబంధు పథకాన్ని రూ.10వేల నుంచి 16వేలకు పెంచి అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అనితాపకీరప్ప, సయ్యద్ అంజద్, పట్లోళ్ల వెంకటలక్ష్మి, బాలమణి, గోవింద్, పార్టీ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.